

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

శుక్రవారం,22 ఆగస్టు 2025

8 పేజీలు


### కార్యకర్తలకు న్యాయం చేయలేని

# పదవి నాకొద్దు

- టీడీపీ కో-ఆర్డినేటర్ పదవికి "పిల్లి" రాజీనామా
- సత్తిబాబు,బాబీ,నానాజీలపై విసుర్లు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** కాకినాడ రూరల్‌లో తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ విఫలమైందని, జనసేనకు చెందిన ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) పథకాలలో తెలుగుదేశం పార్టీకి ఇవ్వవలసిన 50శాతం వాటాను ఇవ్వకుండా చేస్తున్నారని, దానివల్ల కార్యకర్తలకు ఏవిధమైన న్యాయం చేయలేకపోతున్నాననే మన స్థాపనతో టీడీపీ ఇచ్చిన కో-ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని కాకినాడ రూరల్ మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి భర్త, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు.కాకినాడ రూరల్ వలసపాకలలోని తన నివాసంలో గురువారం విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పిల్లి మాట్లాడుతూ కాకినాడ రూరల్లో తెలుగుదేశం పార్టీకి సముచిత స్థానం కల్పించడంలో పార్టీ విఫలమైందని, ఎన్నికల ప్రచారంలో తిరిగేటప్పుడు ఎన్నికల్లో గెలిచిన తర్వాత కూటమి ప్రభుత్వంలో కాకినాడ రూరల్‌గాను తెలుగుదేశం పార్టీకి 50 శాతం, జనసేనకు 50 శాతం అనే సిద్ధాంతంతో తెలుగుదేశం కార్యకర్తలు అందరూ జనసేన జెండా మోసి అభ్యర్థిని గెలిపించుకున్నామన్నారు. కానీ గడిచిన 14 నెలలలో గెలిచిన ఎమ్మెల్యే నానాజీ కనీసం తమ వంక కూడా చూడకపోగా టీడీపీ కార్యకర్తలను, నాయకులను కానీ పట్టించుకునే పరిస్థితి కూడా లేదని పిల్లి ఆవేదన వ్యక్తం చేశారు. తమ కార్యకర్తలకు ఏవిధమైనన్యాయం చేయలేకపోతు న్నానే బాధతో రూరల్ కో-ఆర్డినేటర్ పదవికి రాజీనామా చేస్తున్నానని తెలిపారు. అంతేకాకుండా నియోజకవర్గ అబ్జర్వర్‌గా నియమించిన రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఏకపక్ష నిర్ణయాలతో గ్రూపు రాజకీయాలు చేస్తున్నారని కోకో ఆర్డినేటర్‌గా ఉన్న కటకంశెట్టి సత్య ప్రభాకర్ (బాబీ)రూరల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తల్లో విభేదాలు తీసుకొచ్చి తనను రాజకీయంగా ఎదగడానికి లేకుండా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. తప్పుడు రాజకీయాలను నిలువరించ వలసిన స్థానంలో ఉన్న అబ్జర్వర్ కుడిపూడి గ్రూపు రాజకీయాలకు పాల్పడుతున్నారని పిల్లి ఆరోపించారు. తాను 40 ఏళ్ల క్రితం పార్టీలో చేరానని నేటికీ అదే పార్టీలో ఉన్నానని చెప్పారు. తాను చనిపోయిన తర్వాత కూడా టీడీపీ జెండా తనపై కప్పి స్మశానానికి తీసుకెళ్లడమే తన చివరి కోరికని ఆవేదన వ్యక్తం చేశారు.

- తరువాయి 2లో..

## అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- క్యూ ఆర్ కోడ్ స్కాన్ చేసి మీ అభిప్రాయం తెలియచేయండి - కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్‌న్యూస్ :** అన్న క్యాంటీన్‌లో పేదల కోసం అందించే ఆహారం నాణ్యతలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా, రుచిగా మరియు శుచిగా ఉండాలని జిల్లా కలెక్టర్, కమిషనర్ పి. ప్రశాంతి సూచించారు. గురువారం సుబ్రహ్మణ్య మైదానం సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజల అభిప్రాయాలు తెలుసుకుని, నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, మెనూ ప్రకారం భోజన పదార్థాలు ఉండేలా చూడాలన్నారు.సమయపాలన తప్పనిసరిగా పాటించాలని నిర్వాహకులను, సిబ్బందిని ఆదేశించారు. క్యాంటీన్ పరిసరాలలో స్వచ్ఛత, టోకెన్ కౌంటర్, డైనింగ్ ఏరియా, చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశం, టాయిలెట్లు తదితర సౌకర్యాలను ఆమె పరిశీలించారు. ఆర్వో వాటర్ ఫిల్టర్‌ను క్రమం తప్పకుండా శుభ్రపరచాలని,

- తరువాయి 2లో..

## సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు





**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** స్వర్ణ ఆంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఈనెల 23న పెద్దాపురం పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి,అధికారులతో కలిసి పరిశీలించారు. గురువారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. జిల్లా ఎస్పీ బిందు మాధవ్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా,రాష్ట్ర ముఖ్యమంత్రి టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, రెవిన్యూ, పోలీస్, మున్సిపల్ కార్పొరేషన్, రోడ్డు భవనాలు, పోలీస్ తదితర శాఖల అధికారులతో హెలిప్యాడ్, ప్రజా వేదిక, పీ4ఇతర కార్యక్రమాలకు సంబంధించిన ప్రదేశాలను పరిశీలించారు. హెలిపాడ్ నుంచి పెద్దాపురం కొండయ్య పేటలోని గృహాల వరకు ఏఎస్ఎల్ నిర్వహించారు. తొలుత పెద్దాపురం - జి.రాగంపేట రోడ్డులోని

- తరువాయి 2లో..

## వ్రత ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పాదగయలో శుక్రవారం జరగనున్న సామూహిక వరలక్ష్మీ వ్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి,జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌లు పరిశీలించారు. స్థానిక అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమ ప్రణాళిక మ్యాప్‌ను పరిశీలించి, భక్తుల కొరకు ఏర్పాటు చేసిన సౌకర్యాల కోసం ఆరాతీసి తగుసూచనలు సలహాలు ఇచ్చారు. భక్తులకు ఎటువంటి

- తరువాయి 2లో..



## మన్యంలో 'గంజాయి' సాగు, రవాణాకు అడ్డుకట్ట!

- వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్న పోలీసులు







**రంపచోడవరం,మేజర్‌న్యూస్:**అల్లూరి సీతారామరాజు జిల్లా పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయి సాగు, రవాణా పూర్తిగా అదుపుచేయడానికి జిల్లా పోలీసులు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. జిల్లా అటవీ ప్రాంతంలో జీరో గంజాయి సాగు,రవాణా నిర్మూలించే ఉద్దేశంతో అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు కృషి చేస్తున్నారు.జిల్లాపోలీసులు ఈసంవత్సరం జీరో గంజాయి సాగులక్ష్యాన్ని సాధించడంతో పాటుఎన్‌డీపీఎస్ చట్టం కిందగంజాయి రవాణా నెట్‌వర్క్‌ను నిర్వీర్యం చేయడానికి సమగ్ర, వ్యూహాత్మక రూపకల్పనను అవలంభించారు. ఈవ్యూహంలో భాగంగా ప్రధానంగా రైతులు పునరావాసంపై సాచురేషన్ విధానం ప్రారంభించారు.దాదాపు 30,000 మంది రైతులకు ప్రత్యామ్నాయ ఆదాయ వనరుగా పంటల సాగుకు మద్దతు ఇస్తున్నారు. ప్రతి రైతు చట్టబద్ధమైన, లాభదాయకమైన జీవనోపాధి వైపు దారి మళ్లేలా చేస్తూ, అక్రమ గంజాయి సాగు వెనుక ఉన్న ఆర్థిక ప్రేరణను జిల్లాలో వ్యవస్థాత్మకంగా తొలగిస్తున్నారు. పోలీసులు గంజాయి స్మగ్లింగ్ నెట్వర్క్‌లపై నిరంతరం ఒత్తిడి పెంచుతున్నారు. ఇప్పటివరకు 30పిట్ ఎన్‌డీపీఎస్ నిర్బంధ ప్రతిపాదనలు సచివాలయానికి పంపబడ్డాయి. ఇంతే సంఖ్యలో ప్రతిపాదనలు ప్రస్తుతానికి పరిశీలనలో ఉన్నాయి. పునరావృత

- తరువాయి 2లో..

# కార్యకర్తలకు న్యాయం చేయలేని పదవి నాకొద్దు

**మొదటిపేజి తరువాయి**

రూరల్ నియోజవర్గంలో పార్టీలో ఉన్నాకార్యకర్తలకున్యాయం చేయలేక పోతున్నాన్న బాధ తనను వేధిస్తుందని వెల్లడించారు. అనేకమార్లు ఈ విషయాన్ని రాష్ట్ర స్థాయి పెద్దల వద్దకు తీసుకువెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేకపోవడం రాను రాను కార్యకర్తల వద్ద తాను చులకన అయ్యే పరిస్థితి కనపడుతుందని అందువల్లనే తాను తన పదవికి రాజీనామా చేసి కేవలం కార్యకర్తగా కొనసాగుతానని పిల్లి స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ఆదేశించిన కార్యక్రమాలను అయినా తన శక్తివంచన లేకుండా చేస్తానని పిల్లి తెలిపారు.

**'పిల్లి' సేవలు అధిష్టానానికి తెలుసు : మాజీ ఎమ్మెల్యే వర్మ**

కూటమి ప్రభుత్వంలో చిన్న చిన్న మనస్పర్థలు సహజంగా వస్తాయని, వాటిని కుటుంబం పరంగా తాము చక్కదించుకుంటామని పిఠాపురం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ తెలిపారు. పిల్లి సత్యనారాయణమూర్తి పార్టీ పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన స్వగృహానికి వర్మ చేరుకున్నారు. సుదీర్ఘ సమయం పిల్లితో చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందని కొన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న మనస్పర్థలు పార్టీ శ్రేణులు వద్ద వస్తున్నాయని, వీటన్నిటిని అధిష్టానం పరిష్కరిస్తుందని వర్మ తెలిపారు. అదేవిధంగా పిల్లి ఇప్పటివరకు పార్టీకి చేసిన సేవలు ఎనలేనివని, ఎట్టి పరిస్థితుల్లోనూ సత్తిబాబును వదులుకునే పరిస్థితి పార్టీకి లేదని చెప్పారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా ఇన్చార్జి మంత్రి పి.నారాయణ సూచన మేరకు తాను పిల్లి దంపతులతో సుదీర్ఘంగా మాట్లాడానని, ఒక వారం రోజుల్లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, సీఎం చంద్రబాబు వీరితో చర్చిస్తారన్నారు. ఇది కేవలం కుటుంబంలో వచ్చిన చిన్న మనస్పర్ధగా మాత్రమే చూడాలని వర్మ అన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం

**పెరవలి, మేజర్ న్యూస్ :** ఆగస్టు 22 వ తేదీ శుక్రవారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు 33 కెవి నిడదవోలు కానూరు ఫీడెర్మరమత్తులు మరియు 33/11 కె.వి కానూరు సబ్స్టేషన్ మరమత్తులు మరియు కానూరు కొండలమ్మ గుడి దగ్గర స్తంభం ఎత్తడం గురించి కానూరు విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో గల కానూరు ,నడుపల్లి ,కానూరుఅగ్రహారం,ఉసులుమర్రు గ్రామములకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగును.వ్యవసాయ విద్యుత్ ఉదయం 05:00 గంటల నుండి 09:00 గంటల వరకు మరియు మధ్యాహ్నం 01:00 నుండి సాయంత్రం 06:00 గంటలవరుకు ఇవ్వబడును.కావున గృహ మరియు వాణిజ్య విద్యుత్ వినియోగదారులు సహకరించవలసినదిగా ఎన్. నారాయణ అప్పారావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఆపరేషన్ వారు కోరారు.

# తీర ప్రాంతంలో పోర్ట్‌లకు రైల్వే లైన్ల అనుసంధానం మరింత పెంచుతాం

**– ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ప్రశ్నకు**

**కేంద్ర రైల్వేశాఖా మంత్రి లిఖిత పూర్వక సమాధానం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తీర ప్రాంతం వెంబడి ఉన్న ప్రధాన పోర్టులకు రైల్వే లైన్ల అనుసంధానాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఏపీలో రైల్వే ప్రాజెక్టుల పురోగతి, పోర్టులకు రైల్వేలైన్ కనెక్టివిటీ పెంపు పై గురువారం కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ అడిగిన ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖా మంత్రి అశ్వినీ వైష్ణవ్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. తీర ప్రాంతంలో రైల్వే లైన్ అనుసంధానం మరింత పెంచేందుకు ఇప్పటికే కోటిపల్లి–నరసాపురంల మధ్య రూ.2,120 కోట్లతో కొత్త రైల్వే లైన్ నిర్మాణం చేపట్టగా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. అలాగే ఏపీలో తీర ప్రాంతంలో రైల్వే లైన్ అనుసంధాన్ని మరింత పెంచేందుకు ఆరు కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టుల సంబంధించిన డిపిఆర్‌లను ఆమోదించడం జరిగిందని తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే ప్రాజెక్టుల బడ్జెట్‌ను దశాలవారీగా పెంచుతున్నామని, 2025-26లో రూ.9, 417 కోట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు.

# ఆశ్రమ పాఠశాల బాలికలతో పనులు చేయిస్తారా?







**– స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి**

**– ఏఎస్‌పి జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు డిమాండ్**

**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులతో వెట్టిచాకిరీ పనులు చేయించడంపై గిరిజన నాయకులు మండిపడుతున్నారు. పాఠశాలలో విద్యార్థునులతో పనులు చేయిస్తున్న స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఏఎస్‌పి జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు డిమాండ్ చేసారు. అడ్డతీగల గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థునులతో వివిధ పనులు స్కూల్ యాజమాన్యం చేయించారని, చదువుకోవలసిన పిల్లలతో ఇలా పనులు చేయించి వారి విద్య సమయాన్ని నాశనం చేస్తున్నారని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా అధ్యక్షులు తీగల బాబురావు ఆరోపించారు. ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో పనులు చేయడానికి సిబ్బంది లేరా అని ఆయన ప్రశ్నించారు. ఆఫీస్ రూమ్ పిల్లలతో ఊడిపించటం, పాఠశాల సరుకులు పిల్లలతో మొయించటం, చెత్త చెదారం పిల్లలతో పారేయించటం, గార్డెన్‌లో గడ్డి పీకించటం లాంటి పనులు చేయించటానికి పిల్లలను స్కూల్‌కి పంపించలేదన్నారు. వారు బాగా చదువుకుని ప్రయోజకులు అవ్వాలనే ఉద్దేశ్యంతో పంపించారని, అయితే స్కూల్ యాజమాన్యం పిల్లల విలువైన విద్య సమయాన్ని ఇలా పాడుచేసి విద్యకు దూరం చేయడం అంటే వారి జీవితాన్ని నాశనం చేయటంతో సమానమన్నారు. స్కూల్ యాజమాన్యంపై స్కూల్ నిర్వహణ విధానంపై చాలా ఆరోపణలు వస్తున్నాయని, అలాగే ఈ సంఘటనపై విచారణ జరిపి స్కూల్ యాజమాన్యంపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రంపచోడవరం డివిజన్ అధ్యక్షులు మోడిద నూకరాజు, డివిజన్ కోఆర్డినేటర్ పీఠ ప్రసాద్ పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**మొదటిపేజి తరువాయి**

పాత్రలు, ప్లేట్లను తప్పని సరిగా వేడి నీటిలోనే శుభ్రంచేయాలని సూచించారు.భోజనం నాణ్యతపై లబ్ధిదారుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, ప్రజలు తమ సూచనలు క్యాంటీన్ లో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా నేరుగా తెలియ జేయవచ్చని తెలిపారు. పేదల కోసం ప్రభుత్వం కేవలం 5 రూపాయలకే అల్పాహారం, భోజన సదుపాయం కల్పిస్తోందన్నారు. అన్నా క్యాంటీన్ లలో ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.అలాగే ప్రతిరోజూ అన్న క్యాంటీన్లను పరిశీలించి, ఏమరమ్మతులు ఉన్నా వెంటనే చేయించి ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. భోజన అనంతరం వ్యర్థాలను ఇక్కడ ఏర్పాటు చేసిన చెత్తబుట్ట లోనే వేయాలని ప్రజలకు సూచించారు.

## సీఎం చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

**మొదటిపేజి తరువాయి**

హెలిప్యాడ్, హెలిప్యాడ్‌కు ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం, పీ4కు పెద్దా పురం కొండయ్య పేటలో గృహాలను, సామర్లకోట ఆంజనేయ స్వామి విగ్రహంవద్ద ఉన్నపూర్ణ కళ్యాణమండపం ఇతర ప్రదేశాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 23న స్వర్ణ ఆంధ్ర –స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దాపురంలో పర్యట ించనున్నారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని అవసరమైన ఏర్పాట్లను త్వరితగతిని పూర్తి చేయాలని ఆయన జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దాపురం కాకినాడ ఆర్డీవోలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీర మణి, పెద్దాపురం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి, తహసిల్దార్ సిహెచ్. వెంకటలక్ష్మి, డీఎస్పీ శ్రీహరి రాజు అధికారులు పాల్గొన్నారు.

## వ్రత ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

**మొదటిపేజి తరువాయి**


అసౌకర్యాలు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. క్యూ లైన్లో వేచి ఉండే భక్తులకు త్రాగునీరు ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రాంగణంలో పారిశుధ్యం మెరుగుపరచాలని, సూచించారు.జాతీయ రహదారి పక్కనే ఉండడంతో ట్రాఫిక్‌కు ఎటు వంటి అంతరాయం కలగకుండా నిరంతరం పోలీసులు పర్య వేక్షిం చాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవ ంతం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈవో జగన్మోహన శ్రీని వాస్, గోపాలకృష్ణ సర్కిల్‌ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాస్ ఉన్నారు.

## మన్యంలో 'గంజాయి' సాగు,రవాణాకు అడ్డుకట్ట!

**మొదటిపేజి తరువాయి**

నేరస్తులను నిర్వీర్యం చేసి, భయపెట్టే వాతావరణాన్ని సృష్టించడానికి ఈనిరంతర చర్యలు ప్రతిబింబిస్తున్నాయి.నేరాలఆర్థిక మూలాలను లక్ష్యంగా చేసుకొని, రూ.3.91 కోట్లకు పైగా విలువైన ఆస్తులను గుర్తించి,ఫ్రీజ్ చేసి, స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా 510 ఎన్‌డీపీఎస్ హిస్టరీ షీట్లు తెరవబడి,నిందితులను దీర్ఘకాలిక పర్యవేక్షణలో ఉంచి,వారు మళ్లీ గుంపులు కట్టడం లేదా వ్యాపారం లోకి తిరిగి రావడాన్ని పోలీసులు అడ్డుకుంటున్నారు. సున్నితమైన గ్రామాల్లో,రవాణా కార్యకలాపాలు ప్రధాన సమస్యగా ఉన్న ప్రదేశాలలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు (సి.ఎ.ఎస్.ఓ.) వ్యూహాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఈ ఆపరేషన్లకు డ్రోన్ల పర్యవేక్షణ మద్దతు ఇస్తూ, సాగు ముందుగానే గుర్తించి, స్మగ్లింగ్ మార్గాలను వేగంగా భంగం కలిగించడానికి వీలు కల్పిస్తోంది. దానికి సమాంతరంగా యువత గంజాయి రవాణా వైపు మళ్లకుండా అడ్డుకోవడానికి, ఐటీడీఏ మద్దతుతోనైపుణ్యాభివృద్ధికార్యక్రమాలు విస్తరించి, వారికి క్రమ బద్ధమైన ప్రత్యామ్నాయాలు, సుస్థిరమైన అవకాశాలు అందిస్తున్నారు. ప్రాంతీయ స్థాయిలో, ఒడిశా పోలీసులతో అంతర్రాష్ట్ర సమన్వయం ఈ వ్యూహంలో కీలక భాగంగా ఉంది. కట్ ఆఫ్ ఏరియాలో గంజాయి సాగు జరగకుండా, ఒడిశా రవాణాదారులకు ఆశ్రయంగా మారకుండా సంయుక్త చర్యలు చేపడుతున్నారు. దీంతో సరిహద్దు ప్రాంతాల్లో సేఫ్ హావెన్స్ మూసివేయబడి, చట్టఅమలులో పాలను అడ్డుకోవడం సాధ్యమవుతోంది.రైతుల పునరావాసం, కఠిన అమలు, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడం, అంతర్రాష్ట్ర సమన్వయం అనే సమతుల్య వ్యూహం ద్వారా అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసులు ఈ ఏడాది జీరో గంజాయి సాగు లక్ష్యం వైపు నిర్ణయాత్మకంగా అడుగులు వేస్తున్నారు. రవాణా కార్యకలాపాలు స్థిరంగా తగ్గేలా కృషి చేస్తూ, జిల్లా మొత్తం ఎన్‌డీపీఎస్ రహిత వాతావరణం, భద్రత, చట్టబద్ధమైన జీవనోపాధి సమాజ స్థిరత్వానికి కట్టుబడి ఉన్నట్టు పోలీసు శాఖ ప్రకటించింది.

# మార్గదర్శులు,బంగారు కుటుంబాలను గుర్తించాలి





### - ఏ.ఎస్.ఆర్.జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** మార్గదర్శులు, బంగారు కుటుంబాలను వేగంగా గుర్తించాలని, సేవా సాయంతో సంతృప్తి వస్తుందని అల్లూరి సీతారామరాజు(పాడేరు)జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. రంపచోడవరం మండలం నుండి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా ఏజెన్సీ ప్రాంతాల్లోని మండల స్పెషల్ ఆఫీసర్‌లు, ఎంపిడిఓ లు,తహ శీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ గురువారం నిర్వహించారు. ఇప్పటివరకు నమోదైన మార్గదర్శులు, బంగారు కుటుంబాల వివరాలపై జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మండలాల వారీగా బంగారు కుటుంబాల వివరాలు సిద్ధం చేయాల న్నారు. మండలం స్థాయిలో మండల ప్రత్యేక అధికారి పూర్తి భాధ్యత వహించాలన్నారు.మండల ప్రత్యేక అధికారి మండల అధికారులతో సమావేశాలు నిర్వహించాలని, మండల, సచివాలయం స్థాయిలో పురోగతి లేదన్నారు. మండల ప్రత్యేక అధికారి, తహసీల్దారులు, మండల అభివృద్ధి అధికారులు సమన్వయంతో పనులు పురోగతి సాధించాల న్నారు. రానున్న మూడు రోజుల్లో మార్గదర్శులు, బంగారు కుటుంబాలు గుర్తించాలన్నారు.ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారులు రోజు వారీ ఎన్ రోల్ అయిన మార్గదర్శులు,బంగారు కుటుంబాలపై సమీక్షించాలన్నారు. సచివాలయాలు ద్వారా ఎన్‌రోల్‌వేగవంతం చేయడం జరుగుతుంద న్నారు.మండల ప్రత్యేక అధికారి,తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి వారి మండలాల్లో అవసరాలు, విద్య,వైద్య సహాయం గుర్తించాలన్నారు. గ్రామాల వారీ పర్యటించి, అక్కడ ఉన్నవారు ఎన్ రోల్ అయ్యారో లేదో ఆరా తీసి ఎన్ రోల్ మెంట్ చేయాలన్నారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి కార్యాలయం నుండి వివిధ శాఖల సేవల పనితీరు తెలుసుకుంటూ సేకరించిన ఐవిఆర్ఎస్ కాల్స్‌ను ఉద్దేశించి పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ, పోలీసు, సివిల్ సప్లయిస్, ఆరోగ్య శాఖ జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ విశ్లేషించి ఆదేశాలుజారీ చేస్తూ, పలు సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం.జె.అభిషేక్ గౌడ్, రంపచోడవరం, చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కె.సింహాచలం, అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నొక్వాల్, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్యమన్, పాడేరు నుండి జిల్లా రెవిన్యూ అధికారి పద్మాలత, జిల్లా పి4 ప్రత్యేక అధికారి,ప్రత్యేకఉప కలెక్టర్ ఎం.వి.ఎస్.లోకేశ్వరరావు, డిజిపిఓ కె.పి.చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు హాజరైయ్యారు.

## మాజీ మంత్రి కన్నబాబును పరామర్శించిన కాపు సద్భావన సంఘం

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** మాజీమంత్రి, మాజీ కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ ఇటీవల మరణించగా ఆ కుటుంబాన్ని ఆంధ్ర కాపు సద్భావన సంఘం కన్నబాబు నివాసానికి వెళ్లి సత్యనారాయణ చిత్రపటానికి నివాళులర్పించి, కన్నబాబును, వారి సోదరుడు కురసాల కళ్యాణకృష్ణను పరామర్శించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు వాసిరెడ్డి యేసు దాసు మాట్లాడుతూ కాకినాడలో ఆనాడు మహానటుడు విశ్వనట చక్రవర్తి ఎస్వీ రంగారావు, ఆంధ్ర భోజ శ్రీకృష్ణదేవరాయల విగ్రహాలు ఏర్పాటుకు ఆయన చేసిన కృషి మరువలేనిది అని గుర్తు చేశారు. అలాంటి పెద్దాయన మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. పరామర్శించినవారిలో కాపు సద్భావన సంఘం గౌరవ అధ్యక్షులు బసవా ప్రభాకరరావు, ఉపాధ్యక్షులు వినాయక మాధవరావు, పేపకాయల నానాజీ, జాయింట్ సెక్రెటరీలు దామిశెట్టి శ్రీనివాస్, బిందాన సురేష్ బాబు, బాబీ, రెడ్డం రాజా తదితరులు వున్నారు.



## కట్టుంగ సర్పంచ్ బ్రహ్మాజీరావు ఇక లేరు



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని కట్టుగ గ్రామ సర్పంచ్, సీనియర్ వైయస్సార్ పార్టీ నాయకులు కరుటూరి బ్రహ్మాజీరావు బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన అందరికీ సుపరిచితులు. ఆయన మృతి పట్ల వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి, ఎంపీపీ కుండా అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయి బాబా, మండల వైఎస్ఆర్సిపి అధ్యక్షులు కనుమూరి శ్రీనివాసరాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి రామకృష్ణం రాజు, వైఎస్ఆర్సిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కప్పల శ్రీధర్, మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు ముదునూరి కృష్ణంరాజు, సర్పంచులు పాల నాగేశ్వరరావు, గాదిరాజు రామకృష్ణంరాజు, ముదునూరి గణపతిరాజు తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# సెప్టెంబర్ 14న హిందూ న్యాయవాదుల ధర్మ సమ్మేళనం




**కాకినాడ,మేజర్‌న్యూస్ :** హిందూ న్యాయవాదుల ధర్మ సమ్మేళనం సెప్టెం బర్ 14న విజయవాడ శ్రీ తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో స్వామిజీల ఆధ్వర్యంలో జరుగుతుందని హిందూ న్యాయవాదులు తరలివచ్చి విజయవంతం చేయాలని అభయ్ హిందూ సేన వ్యవస్థాపకులు రాధా మనోహర్‌దాస్ స్వామీజీ పిలుపునిచ్చారు. కాకినాడ సిటీ ప్రెస్‌క్లబ్‌లో గురువారం ఆయన ఆహ్వానపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం బాగుండాలంటే ధర్మం బాగుండాలని అన్నారు. పలు రాష్ట్రాలు, ప్రాంతాల్లో క్రిస్టియన్ లాయర్ ఫోరమ్, ముస్లిం లాయర్ ఫోరమ్‌లు ఏర్పాటు చేశారని, హిందూ లాయర్ ఫోరమ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో దేవాలయాలు, మఠాలు, పీఠాలు, ఆశ్రమాలు అన్న సత్రాల ఆస్తులు స్వార్ధపరుల కబంధ హస్తాల్లో చిక్కుకుని అన్యాక్రాంతం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆక్రమణలపై ధర్మ పోరాటానికి న్యాయబద్ధంగా పోరాడేందుకు హిందూ లాయర్ ఫోరమ్ ఎంతో అవసరమని అన్నారు. సదస్సుకు పలువురు స్వామీజీలు హాజరవుతున్నారని తెలిపారు. స్వామీజీలు, హిందూ న్యాయవాదులు ఈ వేదికగా ఏకం కావాలని, అన్యాక్రాంత ఆస్తులు పరిరక్షణకు న్యాయ, ధర్మ ప్రయత్నం చేద్దామని అన్నారు. కార్యక్రమంలో కాకినాడ న్యాయవాదులు శ్రీనివాస రాజు, ఉమామహేశ్వరి, రాజ్ కుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ఉధృతిపై అప్రమత్తంగా ఉండాలి - ఆర్డిఓ శ్రీకర్



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** గౌతమి వశిష్ట గోదావరిలకు గోదావరి ఉధృతి ఎక్కువగా ఉన్నందున రెవెన్యూ పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్ అన్నారు. గురువారం బొబ్బర్లంక వద్ద గోదావరి ప్రవాహాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. లంక గ్రామాల్లో రైతులు పశు వులను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, రాత్రి సమయాల్లో ఎడ్వర్క్ అధికారులు ఏటిగట్లుపై గస్తీగా వుండడంతోపాటు గట్లు బలహీనంగా వున్న ప్రాంతాలు గుర్తించి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని సూచించారు. అంతకు ముందు మెర్లపాలెం గ్రామ పంచాయతీ వద్ద మైనింగ్, పర్యావరణ, అధికారులతో కలిసి సమావేశం నిర్వహించి గ్రామంలో ఇసుక రీచ్ ఏర్పాటుకు గ్రామస్తులు నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించారు. ఆయన వెంట తాసిల్దార్ టి.రాజేశ్వరరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉన్నారు.

## చిరు జన్మదిన సందర్భంగా రక్తదానం



**కాకినాడ, మేజర్ న్యూస్ :** పద్మ విభూషణ్ డాక్టర్ చిరంజీవి 70వ జన్మదినం పురస్కరించుకుని గురువారం స్థానిక కల్పన సెంటర్ రోటరీ బ్లడ్ బ్యాంకులో అఖిల భారత చిరంజీవి యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు ప్రోత్సాహంతో కాకినాడ సిటీ వైడ్ చిరంజీవి, పవన్ కళ్యాణ్ రామ్ చరణ్, అకీరా నందన్ ఫ్యాన్స్ అధ్యక్షులు చింతకాయల చిన్ని ఆధ్వర్యంలో 36వ మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథులు టీడీపీ నేత అమన్ జైన్, జనసేన నేత నల్లం శ్రీను లు మాట్లాడుతూ సిటీ ప్రెసిడెంట్ చిన్ని 25 సంవత్సరాలుగా 36 బ్లడ్ క్యాంపులు అనేక సేవ కార్యక్రమాలు చేయడం ఆనందకరమన్నారు. సిటీ ప్రెసిడెంట్ చిన్ని మాట్లాడుతూ రక్త దానం ద్వారా ఎంతోమంది ప్రాణదానం కలుకుతుందన్నారు.

ఇటువంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని చిన్ని చెప్పారు. శుక్రవారం చిరు జన్మదిన భారీ ఎత్తున నగరంలో నిర్వహిస్తామని చిన్ని చెప్పారు. ఈ రక్త దాన శిబిరంలో కాకినాడ సిటీ ఫ్యాన్స్ పచ్చిపాల కోడి శ్రీను, నంబారి రవి, నీలాపు సూరిబాబు, ఐ.రవి, పినిశెట్టి సుబ్రహ్మణ్యం, ఆర్.కుమారుస్వామి, పచ్చిపాల మధు, గోల్డ్ వాసు, కె.రవి, దూడ సతీష్, మెగా ఫ్యాన్స్, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేడికొండ నీలిమకు జెఎన్టీయుకె పిహెచ్‌డి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** నిపుణుల బృందం సిఫార్సు మేరకు మేడికొండ నీలిమా సమర్పించిన సిద్ధాంత వ్యాసం జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. మేడికొండ నీలిమా ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు లభించింది.

మేడికొండ నీలిమా సమర్పించిన సిద్ధాంత వ్యాసం 'ఆప్టిమైజ్ ఫీచర్ సెలక్షన్ విథ్ ఎన్‌సెంబల్ మోడల్స్ ఫర్ ఎన్‌హాన్స్ ఆటోమేటిక్ వాయిస్ స్పూఫ్ డిటెక్షన్' ను కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం రిటైర్డ్ ప్రొఫెసర్ డా. ఐ.శాంతి ప్రభ ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# పిల్లి బ్లాక్‌మెయిల్ రాజకీయాలు మానుకోవాలి

**– పిల్లి రాజీనామాతో టిడిపికి మంచి రోజులు**

**– వైసిపి కోవర్ట్‌గా పనిచేసిన పిల్లి**



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** టిడిపి రూరల్ కోఆర్డినేటర్ పదవికి రాజీనామా చేసిన పిల్లి సత్తిబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రూరల్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరోపించారు. గురువారం రూరల్ లో పార్టీ నాయకులు కాకరపల్లి చలపతి, కముజు నెహ్రూ, గీశాల శ్రీనివాస్ మీడియా సమావేశంలో మాట్లాడారు. 2014-19 మధ్య వైసీపీ నేతలతో కుమ్మకై ముఖ్యంగా చంద్రశేఖర్ రెడ్డికి అనుకూలంగా పనిచేసిన పిల్లి సత్తిబాబు ఏ ముఖం పెట్టుకుని నేడు పార్టీని విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. 2024 ఎన్నికలలో పార్టీ టికెట్ ఇవ్వలేదని ఆయన నివాసంలోనే చంద్రబాబు, లోకేష్ ఫ్లెక్సీలు తగలబెట్టిన సంఘటన నిజం కాదా అని ప్రశ్నించారు. అదేవిధంగా ఎన్నికలలో తుతూ మంత్రంగా తిరిగారని, పార్టీ కోసం పని చేసిన వారిని పట్టించుకోలేదని ఆరోపించారు. పార్టీ అధినేత చంద్రబాబు 2019-24 మధ్యలో జరిగిన సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో పోటీకి నిలబడిన అభ్యర్ధులను పోటీ నుంచి ఉపసంహరింపజేసి వైసీపీకి అనుకూలంగా పనిచేసిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. బీసీ కార్పొరేషన్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నప్పుడు పనికి ఆహార పథకంలో బియ్యం స్వాహా చేశారని సాక్షాత్తు తెలుగుదేశం ప్రభుత్వమే ఆయనపై కేసు పెట్టి జైలుకు పంపిందని వారు గుర్తు చేశారు. అదేవిధంగా తూరంగిలో రోడ్డుకు సంబంధించి ఎమ్మెల్యేగా ఉన్న అనంతలక్ష్మి నిధులు దుర్వినియోగం చేశారని స్థానికులు కేసు వేశారని ఈ కేసులో ఆ తప్పు రుజువు కావడంతో ఆమె ఐదు సంవత్సరాలు ఎన్నికల్లో పోటీ చేయకూడదని లోకాయుక్త తీర్పు చెప్పిందని వెల్లడించారు. తరచూ పార్టీపై అలగడం, ఇంట్లో ఉండిపోవడం పిల్లి దంపతులకు ఆనవాయితీ అన్నారు. 2024 ఎన్నికలలో ఆయన అయిష్టంగానే బయటి తిరిగేరని, ఆయన కుమారుడు వైసీపీ అభ్యర్ధి కన్నబాబుకు మద్దతుగా ఎన్నికల్లో తిరగడమే కాకుండా డబ్బులు పంపిణీ చేశారని, ఈ విషయాన్ని స్వయంగా రూరల్ ఎమ్మెల్యే నానాజీ బహిరంగంగా ప్రకటించారని తెలిపారు. సాక్షాత్తు శెట్టిబలిజ నాయకులను తాకట్టు పెట్టిన ఘనత వారిదే అన్నారు. పార్టీ కోసం పని చేసినవారిని, కన్నతల్లి లాంటి పార్టీని విమర్శించిన పిల్లి సత్తిబాబుపై అదిష్టానం తీవ్రమైన చర్యలు తీసుకోవాలని కోరారు. పిల్లి సత్తిబాబు అవినీతి గురించి ఏ శెట్టిబలిజ నాయకుడిని అడిగినా ఆయన స్వార్థం గురించి చెబుతారు అన్నారు. తను స్వార్థం కోసం రాజకీయ నాయకుల భార్యలపై కూడా నిందలు వేసిన పిల్లి సత్తిబాబు స్వభావం ఎలాంటిదో ప్రతి మహిళ గుర్తించాలి అన్నారు. కార్యకర్తలకు అన్యాయం జరిగిందని తెలుగుదేశం అధ్యక్షుడు దేవు వెంకన్న ఆవేదన వ్యక్తం చేసి కన్నీళ్లు పెట్టుకున్నా రని గుర్తు చేశారు. ఆరుసార్లు పైగా వెంకన్న అధ్యక్షునిగా పనిచేసినప్పటికీ ఏ కార్యక్రమానికి తనను పిలవలేదని ఆయన బహిరంగంగా నిరూపించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. మేము చేసిన ఆరోపణలకు పిల్లి దంపతులు బహిరంగ చర్చకు రావాలని, సమయం వారిచ్చినా, మమ్మల్ని అడిగినా చెప్పేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఏఎంసి ఛైర్మెన్ కోసం ఎన్ని ముడుపులు తీసుకున్నారో వాస్తవాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిల్లి దంపతులు కన్నతల్లి లాంటి తెలుగుదేశం పార్టీకి వెన్నుపోటు పొడిచి వైసిపి నాయకులు చెప్పిన మాటలు వల్లే వేస్తున్నారని, ఇలాంటి బ్లాక్‌మెయిల్ నాయకులపై పార్టీ చర్యలు తీసుకోకపోతే పార్టీ నష్టపోయే అవకాశం ఉంటుంది అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోనే తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని, ఇలాంటి చీడపురుగులు పార్టీ నుంచి బయటికి పోతే పార్టీలో కొత్త రక్తం వస్తుందని వారు గుర్తు చేసారు. నామినేటెడ్ పదవుల్లో, అలాగే నియోజకవర్గానికి ఎమ్మెల్యేకు వచ్చిన నిధులలో 50% తనకి ఇస్తేనే పనిచేస్తా అని షరతులు చెప్పడం బ్లాక్‌మెయిల్ కాదా అని ప్రశ్నించారు. ఈ మీడియా సమావేశంలో పార్టీ నాయకులు గుడాల లోవరోజు, వాసంశెట్టి శ్రీనివాస్,తుమ్మల వెంకన్న, ఏటుకూరి నాగమణి, వాసంశెట్టి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.



## బ్రహ్మకుమారి నషా ముక్త భారత్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** 'ప్రజాపిత బ్రహ్మకుమారిస్ ఈశ్వరాయ విశ్వ విద్యాలయం" మాంట్ ఆబూ వారితో కలిసి నషా ముక్త భారత్ నిర్వహించారు. దీనిలో భాగంగా ముఖ్యంగా యువజనులు, మహిళలు, విద్యార్థులలో జాగురుకతను తీసుకువచ్చి వ్యసనాలకు అలవాటు పడకుండా చేయడానికి వారితో "నషా ముక్త భారత్" కోసం ప్రతిజ్ఞ చేయించటం జరిగింది. కాకినాడ శాఖకు చెందిన "బ్రహ్మకుమారిస్" వారి ద్వారా వివిధ పాఠశాలలలో విద్యార్థులను వ్యసనములకు లోను కాకుండా ఉండేందుకు వారి ద్వారా ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

# వైసీపీ పాలనలో తిరుమల పవిత్రతపై, హిందూ భావజాలంపై అనేక దాడులు జరిగాయి

**– చైర్మన్ బి.ఆర్.నాయుడు ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం అనేక సంస్కరణలను తీసుకొస్తున్నాం**

**– ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి ప్రభుత్వం పాలనలో హిందూ భావజాలంపై, తిరుమల పవిత్రతపై చేసిన దాడులను తీవ్రంగా ఖండించారు. నెహ్రూ పేర్కొంటూ "వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలో తిరుమల ప్రాంతంలో అనేక అవకతవకలు జరిగాయి అన్నారు. ఆలయ భూములు, ఆస్తుల విషయంలో భక్తుల విశ్వాసాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వం వ్యవహరించిందని, టీటీడీ భూముల ఆక్రమణ, అమ్మకాలు జగన్ పాలనలోనే ఎక్కువగా జరిగాయని విమర్శించారు. భక్తుల విరాళాలను దుర్వినియోగం చేస్తూ, టీటీడీ నిధులను ప్రభుత్వ అవసరాలకు మళ్లించడం అనైతికమని మండిపడ్డారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో తొమ్మిది రాష్ట్రాల్లో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు నెహ్రూ వెల్లడించారు. ఆయా రాష్ట్రాలు స్థలాలు కేటాయిస్తే, టీటీడీ నిధులతో ఆలయాల నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు. అలిపిరి ఘాటులో 25 ఎకరాల్లో భక్తుల కోసం వసతి గృహాల నిర్మాణం జరుగుతోందని చెప్పారు. టైమ్ స్లాట్ పద్ధతిలో ఉచిత బస్సుల సదుపాయం కల్పించి, గంటన్నరలోనే వైకుంఠం 3 కాంప్లెక్స్ ద్వారా స్వామివారి దర్శనం జరుగుతుందని వివరించారు. ప్రతిరోజూ 80 వేలకుపైగా భక్తులు, కల్యాణకట్టకు 30 వేలమంది పైగా వస్తున్నందున కొత్త మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఆధార్ ఆధారిత విధానం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మానిటరింగ్ ద్వారా వేగవంతమైన సేవలు అందిస్తున్నామని చెప్పారు.

తప్పుడు ఆరోపణలపై ఖండన..టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడుపై వస్తున్న ఆరోపణలు నిరాధారమని నెహ్రూ తేల్చిచెప్పారు. "ఆయనకు ఉన్న కోటా టికెట్లు ఒక్కరోజు కూడా వాడలేదు. అయినా తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఇది తిరుమలపై బురద జల్లడమే" అని అన్నారు. జగన్ ప్రభుత్వంపై విమర్శలు జగన్ రెడ్డి, భూమన కరుణాకరరెడ్డి వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. "హిందూమతంపై జగన్‌కు నమ్మకం లేదు. ఆయన పాలనలోనే దర్శనం టికెట్లను అమ్ముకున్న సందర్భాలు ఉన్నాయి" అని ధ్వజమెత్తారు. చివరగా నెహ్రూ పిలుపునిస్తూ హిందూ సంప్రదాయాలను కాపాడటం, తిరుమల పవిత్రతను నిలబెట్టడం మా ధర్మం. జగన్ ప్రభుత్వం చేస్తున్న హిందూ వ్యతిరేక చర్యలపై ప్రతి భక్తుడూ అప్రమత్తం కావాలి"అన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, నియోజవర్గ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ భూపాలపట్నం ప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీ వినాయక చవితి పందిరి రాట ముహూర్తం

**– పాల్గొన్న కమిటి సభ్యులు**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలోని స్థానిక దర్గాసెంటర్ రోడ్డులో నాయీ బ్రాహ్మణ కాలనీ వద్ద గల శ్రీ సీతారామ గణపతి ఆలయ కమిటి ఆధ్వర్యంలో గురువారం శ్రీ వినాయక చవితిని పురస్కరించుకుని కమిటి సభ్యులు పందిరి రాట ముహూర్తం చేశారు. ఈ కార్యక్రమంలో యువ కౌన్సిలర్ విడదాసరి రాజా (నాగేంద్ర), కమిటి సభ్యులు తమ్మిరి శ్రీను, కొమ్మన మూర్తి, యేసు, డి.శ్రీను, వీరబాబు, భారీ సంఖ్యలో మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య కళాశాలలో ఘనంగా వ్యవస్థాపక దినోత్సవం




**కాకినాడ, మేజర్ న్యూస్ :** స్థానిక ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు కళాశాల పూర్వవిద్యార్థులు కొత్త సుధీర్, కపిల్ మరియు నిఖిల్ విశిష్ట అతిథులుగా హాజరై విద్యార్థులతో స్ఫూర్తిదాయక అనుభవాలను పంచుకున్నారు. వారు తమ వ్యాపారాల్లో సాధించిన విజయాలను వివరించి, కృషి, నిబద్ధత, నూతన ఆలోచనలతో ముందుకు సాగితే ప్రతి విద్యార్థి గొప్ప స్థాయికి ఎదగగలడని సందేశమిచ్చారు. కొత్త సుధీర్ విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడలో టీమ్ పార్కులు, మినీ స్టూడియోలు నిర్మించి విజయవంతమైన వ్యాపారవేత్తగా స్థిరపడ్డారు. కపిల్ తూర్పుగోదావరి జిల్లాలో అమరాన్ బ్యాటరీ డిస్ట్రిబ్యూటర్‌గా వ్యాపారాన్ని విస్తరించి వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్నారు. నిఖిల్ స్థాపించిన పవిత్ర జ్యువెలర్స్ స్థానికంగా మంచి గుర్తింపు సాధించి లాభదాయకంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కామర్స్ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఇన్చార్జి మూర్తి, కామర్స్ విభాగాది పతి డా.సయ్యద్ అన్సర్ అలీ, అపర్ణ స్రవంతి, పి. నరసింహ రావు, ఎం. రమణి, ఎస్.గుల్షన్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పశువుల సంరక్షణపై ఆరా

**– ముంపుప్రాంతాల్లో పర్యటించిన జిల్లా పశుసంవర్ధక అధికారి**



**కొత్తపేట, మేజర్ న్యూస్ :** పాడి రైతులు వరద సమయాల్లో జాగ్రత్తలు వహిస్తూ పశువులను కాపాడుకోవాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె.వెంకట్రావు సూచించారు. గోదావరి వరదల కారణంగా గురువారం మండలంలోని వానపల్లి గ్రామ శివారు వరద ముంపు ప్రాంతాలైన సత్తెమ్మ లంక,గనిశెట్టి వారి లంకలలో పర్యటించారు. ఈ పర్యటనలో పశువుల ఆరోగ్యం, సంరక్షణపై రైతులతో సంభాషించి అరా తీసారు. అలాగే పశువుల సంరక్షణ,పోషణ,వ్యాధి నివారణ మరియు ఇతర సంబంధిత అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అవసంమైతే మందులు,టీకాలు మరియు ఇతర సహాయక చర్యలను అందించేందుకు సిద్ధంగా ఉండాలని స్థానిక పశుసంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు.

ఈయనతో పాటు వానపల్లి వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ మోటూరి రామారావు,ఏ.హెచ్.ఏ ఎమ్.దుర్గా రావు ,హెచ్.ఏ సంజీవ్ శర్మ మరియు పశువైద్య సిబ్బంది పర్యటించారు.

# విలేజ్ యాక్షన్ ప్లాన్ ద్వారా సమస్యలు గుర్తించాలి





**– జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజనుల గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా'ఆది కర్మయోగి ప్రోగ్రాం' ద్వారా ప్రజలను భాగస్వాములను చేస్తూ విలేజ్ విజన్ మ్యాప్, విలేజ్ యాక్షన్ ప్లాన్ ద్వారా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు (పాడేరు) జిల్లా కలెక్టర్ ఏ.ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ సమావేశం హాల్లో ఈనెల 19వ తేదీ నుండి ఈనెల 21వ తేదీ వరకు ఆది కర్మయోగి కార్యక్రమంలో భాగంగా మండల స్థాయి అధికారులకు మూడు రోజులు పాటు నిర్వహించిన శిక్షణ ముగింపు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, రంపచోడవరం ఐటీడీఏ కట్టా సింహాచలం ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గిరిజనులు, గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్ల ద్వారా మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లలకు ఆది కర్మయోగి ప్రోగ్రాంపై శిక్షణ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిక్షణ పొందిన మండల స్థాయి మాస్టర్ ట్రైనర్లు గ్రామస్థాయిలో కొంతమందికి ఆది కర్మయోగి శిక్షణ ఇచ్చి ఎంపిక చేసిన గ్రామాలలో ప్రజల ప్రాధాన్యత ఆధారంగా విద్యా, వైద్యము, త్రాగునీరు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, రహదారులు, గ్రామస్తులతో సమస్యలు తెలుసుకుని విలేజ్ విజన్ మ్యాప్, యాక్షన్ ప్లాన్ జాబితా తయారుచేసి సమర్పించాలని ఆయన అన్నారు. దేశంలో గిరిజన ప్రాంతాలు అభివృద్ధి చెందే విధంగా ఉద్యోగులు, ప్రజలందరూ కర్మయోగి గా మారాలని ఆయన అన్నారు. ఏజెన్సీలో కిందస్థాయి నుండి పైస్థాయి వరకు ప్రతి గ్రామం, ప్రతి గిరిజనుడు అభివృద్ధి చెందాలన్నారు. ఇతర దేశాలకు దీటుగా మన గిరిజన ప్రాంతం అభివృద్ధి చేయడయే ఆది కర్మయోగి ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. గిరిజన ప్రాంతం నూటికి 98 శాతం అభివృద్ధి చెందాలన్నారు. ఏజెన్సీ గిరిజన గ్రామాలలో చిన్న చిన్న త్రాగునీటి సమస్యలు, పారిశుధ్య కార్యక్రమాలకు సంబంధించిన మరమ్మత్తులకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ ద్వారా జాబితా తయారు చేసి సమర్పించాలని ఆయన అన్నారు. గిరిజన గ్రామాల అభివృద్ధికి సంబంధించి ఆది కర్మయోగి ప్రోగ్రాం వివరాలను గ్రామ ప్రజలకు తెలియజేయాలన్నారు. ఆది కర్మయోగి, డిఏ జూగా ప్రోగ్రాం ద్వారా సచివాలయాల పరిధిలోని కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, డిజిటల్ అసిస్టెంట్స్, ఎన్జీవో సిబ్బంది ఆయా గ్రామాలలో ముందుగా సమస్యలు తెలుసుకొని విజన్ యాక్షన్ ప్లాన్ ద్వారా తెలుసుకోవాలని ఆయన అన్నారు. సమస్యలు తెలుసుకొని ఆయా గ్రామాలకు సంబంధించిన గిరిజనుల సహాయంతో విజన్ మ్యాప్ తయారు చేయాలని ఆయన అన్నారు. విజన్ మ్యాప్ తయారు చేయుటకు సంబంధిత అధికారులు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. 2047 సంవత్సరానికి గిరిజన ప్రాంత గ్రామాలు, గిరిజనులు అభివృద్ధి చెందే విధంగా ఆది కర్మయోగి, డిఏ జూగా, ప్రీతి యోగి ప్రోగ్రాం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో జనరల్ డి ఎన్ వి రమణ, జిల్లాస్థాయి మాస్టర్ ట్రైనర్లు జి.శారదా దేవి, చంద్ర కిరణ్, శిరీష, రామం, అచ్యుత్ కిరణ్, ధ్రువకుమార్, ఏజెన్సీ మండలాల ఎంపీడీవోలు, వైద్యాధికారులు, ఇంజనీర్లు, సిడిపివోలు, మండల విద్యాశాఖ అధికారులు, సహాయ గిరిజన సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# వసంతవాడ మాజీ సొసైటీ అధ్యక్షులు వీర్రాజు మృతి



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని వసంతవాడ గ్రామ మాజీ సొసైటీ అధ్యక్షులు, సీనియర్ తెలుగుదేశం నాయకులు పెనుమత్స వీర్రాజు (70) గురువారం మృతి చెందారు. ఈయన గ్రామంలోనే కాకుండా మండలంలోని గ్రామాల ప్రజలతో మమేకమై ఉండేవారు. ఆయన మృతి అందరిని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఆయన మృతి పట్ల కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కూటమి నాయకులు ముదునూరి వెంకటరాజు, కరుటూరి నరసింహారావు, కూసంపూడి రామకృష్ణంరాజు, ముల్లపూడి భాస్కరరావు, తోటకూర సుబ్బరాజు, పి.ఎస్.రాజు, దండు సీతారామరాజు, బైర్రాజు బంగార్రాజు, తోట రజిని తదితరులు సంతాప వ్యక్తం చేశారు.

## 15 సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలక పదవుల్లో ఉండి

## సొంత ఊరికి రోడ్డు వేయించుకొని నరసింహ నువ్వు నన్ను విమర్శించటం తగునా..?

**– ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** రాజుపాలెం, రామవరం రోడ్డు వేయించాలని బుధవారం మాజీ మంత్రి, మాజీ ఎంపీ తోట నరసింహం నిరసన తెలియజేయడంపై ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పందించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి నరసింహం గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో ఈ రోడ్డును పూర్తి చేయలేదని చాలా స్పష్టంగా తెలియజేసినందుకు ముందుగా ఆయన స్వాగతిస్తు న్నారని అన్నారు. గత టిడిపి పాలనలో రింగ్ రోడ్డు, సామర్లకోట గోకవరం రోడ్డు నేను శాంక్షన్ తెచ్చుకుంటే, రాజుపాలెం, రామవరం రోడ్డు 29 కోట్ల రూపాయలు ఆనాటి పార్లమెంట్ సభ్యులు తోట నరసింహం శాంక్షన్ తెచ్చుకున్నారని ఈ రెండు రోడ్లు నేను పూర్తి చేయించుకున్నానని ఆ రోడ్డుకు టెండర్లు పిలవకపోవడం తర్వాతే ఎన్నికల రావడం ఎన్నికల్లో వైసీపీ గెలుపొందించడం జరిగిందని అన్నారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వం ఆ రోడ్డుతో పాటు 14 వర్కులు కలిపి కాసులకు కక్కుర్తి పడి గత వైసిపి ప్రభుత్వం టెండర్లు పిలవడంతో ఆ పనులు సబ్ కాంట్రాక్టు ద్వారా డ్రైనేజీలు, కొద్ది దూరం సిమెంట్ రోడ్లు వేసి కాంట్రాక్టర్కు డబ్బులు చెల్లించకపోవడంతో ఆ ఆగిపోయాయని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆయనను ప్రజలు ఎన్నుకున్న ఎమ్మెల్యేలు కాదని ఆయనను ఇన్చార్జిగా సంవత్సరం కాలం కొనసాగించారని అప్పుడు ఈరోజు ప్రభుత్వంతో చెప్పి పూర్తి చేయాలని గుర్తు రాలేదా నరసింహ అని నెహ్రూ అన్నారు. ఈరోజు సంవత్సర కాలంలోనే కోట్లాది రూపాయలతో మల్లిసాల గోకవరం రోడ్డు, రామవరం ఇ ర్రిపాక రోడ్డు ఇలా అనేక రోడ్లు వేయి వేయించటమే కాకుండా సిమెంట్ రోడ్లు, నాలుగు గ్రామాలకు 3000 ఎకరాలకు మూడున్నర కోట్లతో 25న జ్యోతుల పాపారావు ఎత్తిపోతల పథకాన్ని కూడా టెండర్లు పిలవడం జరుగుతుందని అన్నారు. ఈనెల 22వ తేదీన ఉమ్మడి జిల్లాలో 42 కోట్లు పనులకు టెండర్లు పిలవగా కాకినాడ జిల్లాకు 32 కోట్లు, అదేవిధంగా నియోజకవర్గంలో 18 కోట్లతో టెండర్లు పిలవడం జరుగుతుందని అన్నారు. రాజుపాలెం, రామవరం రోడ్డుకి తాత్కాలిక మరమ్మతుల కోసం 28 లక్షలు సాంక్షన్ చేయించి పనులు ప్రారంభిస్తున్నామని అన్నారు. గత 15 సంవత్సరాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల్లో కీలకంగా వ్యవహరించి సొంత రోడ్డు వేయించుకోకుండా నన్ను విమర్శించడం నీకు తగునా నరసింహ అని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, వాసిరెడ్డి ఏసు దాసు, సత్తి సదాశివరెడ్డి, చింతల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని అంగన్‌వాడీల ధర్నా




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగా లబ్దిదారులకు, అంగన్‌వాడీలకు ఉన్నటువంటి ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ యూనియన్ సిఐటియు అఖిల భారత కమిటి ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించి, ధర్నా అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు టి.ఎల్.పద్మ, ఎస్తేర్ రాణిలు మాట్లాడారు. స్నేహలత, కాలేదేవి, తులసి, విజయలక్ష్మీ, మహాలక్ష్మీ, హరిష, పద్దు, దేవి, భవాని, సిఐటియు నాయకులు నీలపాల సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# బండారు సంజీవ్ జన్మదిన వేడుకలు



**కొత్తపేట, మేజర్ న్యూస్ :**స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తనయుడు బండారు సంజీవ్ పుట్టినరోజు సందర్భంగా గురువారం మండల అధ్యక్షుడు గనిశెట్టి వీరేశ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం, వేంకటేశ్వరస్వామి వారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి మొక్కులు నాటారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్,పళ్ళు పంపిణీ చేశారు. అనంతరం బస్టాండ్ లో ఎన్టీఆర్ విగ్రహం వద్ద భారీ కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. సుమారు 200 మంది పేదవారికి అన్నదానం నిర్వహించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ బూసి జయలక్ష్మి భాస్కరరావు, ఉప సర్పంచ్ వీళ్ళ మారుతీ, కంఠంశెట్టి శ్రీనివాసరావు, కడలి భీమేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ష్వింగ్ స్టేటర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌తో రాష్ట్ర స్థాయిలో అవగాహన ఒప్పందం

- జిల్లాలో నైపుణ్య శిక్షణ తరగతులు
- న్యాక్ ఎడి జె. రాజు



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో లిష్వింగ్ స్టేటర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం నేపథ్యంలో తూర్పుగోదావరి జిల్లా స్థాయిలో నైపుణ్య శిక్షణతరగతులు త్వరలో ప్రారంభం కానున్నాయని నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సహాయ సంచాలకులు జె.రాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం–నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ద్వారా, నిర్మాణ రంగంలో ప్రఖ్యాతి గాంచిన ష్వింగ్ స్టేటర్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్‌తో అవగాహన ఒప్పందం కుదిరిందని ఆయన వివరించారు. ఈ ఒప్పందం ప్రకారం చీూణజ ఆమోదిత ఉద్యోగ పాత్రల ఆధారంగా శిక్షణా కార్యక్రమాలు, తరగతి గదులలో సిద్ధాంత బోధనతో పాటు ప్రాజెక్ట్ సైట్లలో ప్రాక్టికల్ శిక్షణ, అత్యాధునిక పరికరాలు, భద్రతా కిట్లు, రవాణా సౌకర్యం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆమేరకు అదనంగా, స్థానిక శిక్షకుల కోసం ూతీశుఱఅఱఅస్త్ర శీట ూతీశుఱఅవతీం (ూూ) కార్యక్రమాలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా సర్టిఫైడ్ మెషిన్ ఆపరేటర్లు, సాంకేతిక నిపుణులుగా యువతను తీర్చిదిద్దడం లక్ష్యమని, శిక్షణ పూర్తిచేసిన అభ్యర్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు కల్పించబడతాయని రాజు తెలిపారు. “ఆంధ్రప్రదేశ్ యువతను ప్రపంచ స్థాయి నైపుణ్యాలతో తయారు చేసి దేశీయ, అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను కల్పించడం ప్రభుత్వ ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. పరిశ్రమల అనుసంధానంతో ఉపాధి పెంపుతో పాటు రాష్ట్ర సామాజిక, ఆర్థిక అభివృద్ధి కొత్త దిశలో సాగుతుందని జె. రాజు స్పష్టం చేశారు.

# విద్యార్థులకు అనేక నూతన సంస్కరణలు తీసుకువచ్చింది కూటమి ప్రభుత్వమే...

**– కొంతమూరు గ్రామంలో జెడ్.పి హైస్కూల్ నందు సరస్వతి దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గోరంట్ల...**

**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు అనేక నూతన



సంస్కరణలు తీసుకువచ్చి, కూటమి ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. గురువారం ఉదయం కొంతమూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శ్రీ సరస్వతి దేవి విగ్రహాన్ని జి.మేడపాడు గ్రామానికి చెందిన సుంకవల్లి ఆదిత్య భార్గవి ఏర్పాటు చేయగా, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సరస్వతి దేవి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ విద్య అనేది అందరికీ అవసరమైందని, ప్రభుత్వం చేస్తున్న కృషితో పాటు ప్రైవేటు రంగాల వారు కూడా ముందుకు రావాలని, దాతల సహకారంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు చదువుల తల్లి సరస్వతీదేవి విగ్రహావిష్కరణ చాలా సంతోష దాయకమని అన్నారు. విద్య శాఖ మాత్యులు నారా లోకేష్ వారి సారథ్యంలో విద్యాశాఖ అనేక నూతన విధానాలతో ముందుకు వెళుతుందని. విద్యార్థులకు అందించిన పుస్తకాలు. యూనిఫామ్‌లు, బ్యాగ్స్, బూట్లు మంచి నాణ్యతతో కూడుకున్నవి అందించారని, వాటితో పాటు తల్లికి వందనం కూడా అమలు చేశారని, మధ్యాహ్న భోజన పథకంలో సన్న బియ్యంతో కూడిన మంచి ఆహారాన్ని అందిస్తున్నారని, ఇంటర్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదని తెలిపారు. విద్యార్థులు విద్యార్థి దశ నుండే చదువుతోపాటు, ఆటలు, పాటలు అన్ని రంగాల్లోనూ రాణించే విధంగా మంచి అలవాట్లను నేర్చుకోవాలని అన్నారు. సంపూర్ణ అక్షరాస్యత దిశగా మనమందరం ముందుకు వెళ్లాలన్నారు. మన ప్రభుత్వ పాఠశాలలో మంచి ఫలితాలు వచ్చే విధంగా ఉపాధ్యాయులందరూ కృషి చేయాలని అన్నారు. పాఠశాల నందు ఇటువంటి మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన దాతలకు, లైన్స్ క్లబ్ వారికి, పాఠశాల పేరెంట్స్ కమిటీ నీ ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పిన్నమరెడ్డి ఈశ్వరుడు, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ నారాయణ గౌడ్, సొసైటీ ప్రెసిడెంట్ అడ్డాల శ్రీను, నున్న కృష్ణ, ఉండవల్లి బంగారురాజు, తాడేపల్లి నాగరాజు, స్కూల్ కమిటీ చైర్మన్ అంగర రాజు, దండమూడి తేజ, సయ్యద్ ఉమర్, షేక్ ఖాసిం, మోహనరావు, బిజెపి మండల అధ్యక్షులు నాగల శివ కుమార్, దండమూడి శ్రీహరి, వీరబాబు, లయన్స్ క్లబ్ సభ్యులు ముళ్ళపూడి రామ సుబ్బారావు, చిట్నీడి శ్రీనివాస్, ఎం. సత్యనారాయణ, మాధవి, చిన్న, పాఠశాల విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయకుడిని పూజిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం..

**– పర్యావరణ మిత్ర గంగాధర్**



**గండేపల్లి, మేజన్ న్యూస్** :వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించు కొని పూజకు అందరూ మట్టివినాయక ప్రతిమలను వినియోగించి పర్యావరణాన్ని పరిరక్షించాలి అని జాతీయ పర్యావరణ మిత్ర అవార్డు గ్రహీత శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి అధ్యక్షుడు తోటకూర గంగాధర్ కోరారు. మనం చేసే పూజల వల్ల మనకు మన తోటి వారికి, సమాజానికి కూడా మేలు కలిగినప్పుడే భక్తి,ముక్తి, ఆనందం అని, ఆడంబరాలకు పోయి ప్రకృతికి హాని కలిగించే ఖరీదైన రంగు రంగు పాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు వినియోగించి పర్యావరణానికి హాని చేయవద్దు అని అన్నారు. మట్టిలో నీటిలో త్వరితముగా కరిగిపోయే మట్టి వినాయక ప్రతిమలను వినియోగించాలని ఇతర పదార్థాలతో చేసిన విగ్రహాలు వినియోగించి మన భావితరాలకు ముప్పు కొనితేవడం మంచిది కాదని, పర్యావరణ సంబంధమైన వినాయక చవితి పర్యావరణహితంగా జరిపి ప్రకృతిని కాపాడాలని అన్నారు. విజ్ఞులైన ప్రతి ఒక్కరు బాధ్యతతో ఈ విషయమై శ్రద్ధ వహించి పర్యావరణ పరిరక్షణకు నడుం కట్టాలి అని పిలుపునిచ్చారు. ఈ విషయం పై ప్రజలలో అవగాహన కల్పించేందుకు గత 15 సంవత్సరాలుగా శ్రీ శారదా రామకృష్ణసేవా సమితి,పెదబ్రహ్మదేవం వారి ఆధ్వర్యంలో వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. యువత స్వచ్ఛంద సంస్థలు, నాయకులు మట్టి వినాయక ప్రతిమలు వినియోగించే విధంగా ప్రజలలో అవగాహన కల్గించి పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలని గంగాధర్ కోరారు.

# ఆక్వా రంగ సమస్యలపై మంత్రులు లోకేష్, అచ్చంనాయుడులను కలిసిన ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ



**– తమ సమస్యలను మంత్రులకు వివరించిన ప్రత్తిపాటి వీరభద్ర కుమార్**

**పెరవలి, మేజర్ న్యూస్ :** అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆక్వారంగం మనుగడ కోసం ప్రభుత్వపరంగా తీసుకోవలసిన చర్యల పై ఉండవల్లిలో మంత్రులు లోకేష్, అచ్చంనాయుడు లను ఆగస్టు 21వ తేదీ గురువారం ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ కలసి వినతి పత్రం అందించింది. ఈ విషయంపై తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం తీపర్రు గ్రామానికి చెందిన ప్రముఖ ఆక్వా పారిశ్రామికవేత్త ఎస్వీఆర్ హేచరీస్, శ్రీనిధి బయోటెక్నాలజీస్, శ్రీనిధి మెరైన్ టెక్నాలజీస్ అధినేత ప్రతిపాటి వీరభద్ర కుమార్ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ అమెరికా ప్రతీకార సుంకాల నేపథ్యంలో రాష్ట్రంలో ఆక్వా రంగం కుదేలైందని ఆక్వా రంగ సమస్యలపై చర్చించేందుకు ఉండవల్లిలో ఆక్వా కల్చర్ అడ్వైజరీ కమిటీ సమావేశమైంది అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్లపై ఆక్వా ఎగుమతి దారులు ప్రాసెసింగ్ యూనిట్ ల యజమానులు, రైతులు ఫీడ్ కంపెనీల యజమానులు, హేచరీస్ యజమానులు, మంత్రులకు పలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా మంత్రులు లోకేష్, అచ్చంనాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ఆక్వారంగానికి అన్ని విధాల అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. రష్యా యూరోపియన్ యూనియన్ మార్కెట్ పై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వారన్నారు. మంత్రులు తమ సమస్యలపై సానుకూలంగా స్పందించారని తదుపరి తమ సమావేశంలో చర్చించిన అంశాలతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాల్సిన చర్యలపై త్వరలో కేంద్రానికి నివేదిస్తామని ప్రత్తిపాటి వీరభద్ర కుమార్ అన్నారు.

# నేడు మరిడమ్మ దేవస్థానం నందు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**– అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ**




**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఉదయం 9 గంటలకు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించబడునని దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ అన్నారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ శ్రీ మరిడమ్మ అమ్మవారిని కలాయ (వేరుశేనగ కాయలతో) అలంకరణ చేయబడునని కావున యావన్మంది భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆమె కోరారు.

# ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెస్టారెంట్ & బార్‌కు ధరఖాస్తుల స్వీకరణ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో ప్రభుత్వ, జిల్లా ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం మున్సిపాల్టీ పరిధిలో ఒక రెస్టారెంట్ & బార్‌కు ఈ నెల 26 వరకు ధరఖాస్తులు స్వీకరించబడునని ఎక్సైజ్ సిఐ కె.వి.వి.డి.అర్జునరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ ధరఖాస్తులు చేసుకునేవారు ఒక బార్ ధరఖాస్తుకు రూ.5 లక్షలు (నాన్ రిఫండబుల్ ఫీజ్) తో పాటు ప్రాసెసింగ్ ఫీజు రూ.10,000/- చెల్లించాలని, ధరఖాస్తు ప్రక్రియ మూడు విధాలుగా (ఆఫ్‌లైన్, ఆన్‌లైన్, హైబ్రిడ్) గా ధరఖాస్తు చేసుకోవచ్చునని సిఐ తెలిపారు. ధరఖాస్తుల స్వీకరణ కాకినాలోని ఫైర్ స్టేషన్ ఎదురుగా గల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కార్యాలయంలో ఉంటుందని, జిల్లా డిపిఇఓ తెలిపారని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు పెద్దాపురం ఎక్సైజ్ స్టేషన్ నందు ధరఖాస్తుదారులు సంప్రదించాలని సిఐ తెలిపారు.

# ఆదిత్య యూనివర్సిటీలో ఏ.ఐ. సాధనాలు విద్య & పరిశోధనపై శిక్షణాతరగతులు




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం ఆదిత్య యూనివర్సిటీలోని ఆదిత్య లెర్నింగ్ అకాడమీ మరియు ఏ.ఐ.ఎం.ఎల్. విభాగం సంయుక్త ఆధ్వర్యంలో ఏ.ఐ. సాధనాలు విద్య మరియు పరిశోధనపై శిక్షణ తరగతులు ప్రారంభించినట్లు యూనివర్సిటీ డిప్యూటీ ప్రో.ఛాన్సలర్ డా. మేడపాటి శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా డా.ఎం.వెంకటేష్ వ్యవహరించారు.ఎ ఐ సాధనాలు, కంప్యూటింగ్ రంగంలో ఫండమెంటల్ సిద్ధాంతం గురించి వివరించారు. ఈ శిక్షణ తరగతులలో ప్రత్యేకమైన శిక్షణ ప్రణాళిక రూపొందించబడింది. ఈ ప్రోగ్రాం ద్వారా విద్యార్థులు మరియు పరిశ్రమ నిపుణులు ఎఐ సాధనాలు తాజా పరిణామాలను అర్థం చేసుకోవచ్చుని మరియు ఈ కార్యక్రమం 5 రోజులు వరకు ఈ కోర్సు ప్రతిరోజూ సాయంత్రం 6:00 గంటల నుండి 7:30 గంటల కొనసాగుతుందని డా ఎం. శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. డా.ఎ. వానతి, డా.ఎ.లక్ష్మణారావు, డాక్టర్. శరవణన్, డాక్టర్ టి. సుమన్ కుమార్ వ్యవహరించారు.

ఈ కార్యక్రమంలో వైస్ ఛాన్సలర్ డా.ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్ ఛాన్సలర్ (అకడమిక్స్) డా.ఎస్.రమాశ్రీ, ప్రో వైస్-ఛాన్సలర్ (ఇంజినీరింగ్ అండ్ సైన్సెస్) డా.ఏ.రమేష్.. రిజిస్ట్రార్. డా.జి. సురేష్, ఆదిత్య లెర్నింగ్ అకాడమీ కోఆర్డినేటర్ డా.ఐ. వీరాంజనేయులు,డాక్టర్ ఎన్.రాజేష్, వివిధ విభాగాల విభాగాధిపతులు, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# సలాదికి జనసేనలో ఉన్నతమైనస్థానం కల్పిస్తాం





- తూము చక్రధర్ హామీ
- కోలాహలంగా సలాది శ్రీనివాస్ బాబు జన్మదిన వేడుకలు
- సలాదికి రాజ్యాంగబద్ధమైన పదవి ఇవ్వాలి
 : న్యాయవాది పి.ఆర్.కృష్ణారెడ్డి
- మా కార్మికులకు కొండంత అండ సలాది
 : కోరమండల్ యూనియన్ అధ్యక్షులు పాతాళ శ్రీనివాస్
- కోవిడ్ కష్టకాలంలో సలాది సేవలు మరువలేం
 : మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బిందాన సురేష్

**కాకినాడ రూరల్, మేజర్‌న్యూస్ :** జనసేన నాయకుడు సలాది శ్రీనివాస్‌బాబుకు జనసేన పార్టీలో ఉన్నతమైన స్థానం కల్పిస్తామని జనసేన నాయకులు తూము చక్రధర్ రావు హామీ ఇచ్చారు. స్థానిక వనసపాకల జంక్షన్ వద్ద మాజీ ఉపసర్పంచ్, హైకోర్టు న్యాయవాది, సినీ నటులు, జిల్లా రాధా రంగా మిత్రమండలి అధ్యక్షుడు, భారతీయ కాపు సేన ఉమ్మడి జిల్లాల అధ్యక్షుడు సలాది శ్రీనివాస్‌బాబు పుట్టినరోజు వేడుక ఘనంగా జరిగింది. మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు జర్నలిస్ట్ బిందాన సురేష్ సభా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పంతం నానాజీ బావగారు తూము చక్రధరరావు, భారతీయ కాపు సేన జాతీయ అధ్యక్షులు కన్నా, ప్రముఖ న్యాయవాది, సామాజికవేత్త పి.ఆర్.కృష్ణారెడ్డి, కోరమండల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ పాతాళ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు జ్యోతుల రాజేష్, జనసేన నాయకులు నూకల నారాయణరావు పాల్గొని సలాదికి దిస్సాలువాలు కప్పి, గజమాలతో ఘనంగా సత్కరించి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని బహుకరించి, కేక్ కట్ చేయించి మిఠాయి తినిపించారు. ఈ సందర్భంగా పి.ఆర్.కృష్ణారెడ్డి మాట్లాడుతూ సలాది సేవలకు రాజ్యాంగబద్ధమైన పదవి ఎమ్మెల్యే నానాజీ ఇవ్వాలని కోరారు. పాతాళ శ్రీనివాస్ మాట్లాడుతూ మా కోరమండల్ వర్కర్స్ యూనియన్‌కు గౌరవ సలహాదారులుగా లీగల్ అడ్వైజర్‌గా మాకు కొండంత అండ సలాది శ్రీనివాసబాబు అని కొనియాడారు. జర్నలిస్టు బిందాన సురేష్ మాట్లాడుతూ ఎప్పుడు చిరునవ్వుతో అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ కోవిడ్‌లో కూడా ఈ గ్రామ ప్రజలకు నెలరోజులపాటు భోజన ఏర్పాట్లు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ కాపు సేన రాష్ట్ర అధ్యక్షుడు గరగపెదబాబు, సిటీ అధ్యక్షుడు పిడకా శేషు, కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు మాధవరపు వీరభద్రరావు, కార్మిక నాయకుడు ఏసుబాబు, జనసేన నాయకులు మంజేరు శ్రీను, కన్నా, టిడిపి నాయకులు మాతా లక్ష్మణ్, జనసేన నాయకులు వరప్రసాద్, సలాది యూత్ అధ్యక్షుడు మాగిశెట్టి మణికంఠ, సలాది నాగబాబు, వెలుగుబంట్ల విజయ్ కుమార్, కొమ్మిరెడ్డి నాగబాబు, బిందాన శ్రీనివాస్, బిందాన జగదీశ్, బిందాన కిరణ్, రాధా రంగా మిత్రమండలి సభ్యులు, పార్టీలకతీతంగా పలువురు ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, జర్నలిస్టులు ఫరీద్, రామకృష్ణ శర్మ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించిన జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాలనీ టిడిపి శ్రేణులు

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** స్థానిక జెవిఆర్ అపార్ట్మెంట్ లో జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబుని జగ్గంపేట జ్యోతుల నెహ్రూ కాలనీ టిడిపి శ్రేణులు మర్యాదపూర్వంగా కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు జీను మణి బాబు మండల టిడిపి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన శుభ సందర్భంగా ఆయనను మర్యాదపూర్వంగా కలిశామని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, అప్పటి మీరందరూ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కలిసి 1996లో పేదలకు జ్యోతుల నెహ్రూ కాలనీ ఏర్పాటుచేసి పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని తరువాత కాలనీకి మళ్ళీ ఆయనే సిమెంట్ రోడ్లు, మౌలిక వసతులు కల్పించాలని గుర్తు చేసుకున్నారు. జీను మణి బాబు గారి సహకారంతో కాల్ నేను మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో



ఈడిశెట్టి కొండబాబు,అప్పికొండ నాగేశ్వరరావు, బురా తాతాజీ, గోళ్ళ చిట్టిబాబు, దేవరకొండ రమణ, బల్ల అప్పారావు, లోడగల రాంబాబు, చల్లా నాగేశ్వరరావు, ఏపూరి చిలకమ్మా, గోళ్ళ వెంకయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చుకోవాలి

- అంగన్వాడి కార్మికులు సమస్యలు పరిష్కరించాలంటూ తాసిల్దార్ వినతి పత్రం
- యాప్‌లను రద్దు చేయాలంటూ నిరసన

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో ప్రభుత్వ ఇచ్చిన హామీలను నెరవేర్చుకొని అంగన్వాడీలు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడికార్మికులు గురువారం తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. అంగన్వాడి లకు ప్రభుత్వం పెట్టిన ఎఫ్ ఆర్ ఎస్ యాప్ తో బాటు ఇతర యాప్ లను తక్షణం రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని, డిమాండ్ చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ జిల్లా నాయకురాలు కె వెంకటలక్ష్మి తదితరులు మాట్లాడుతూ.గత ప్రభుత్వంలో అంగన్వాడీలు చేసిన 42 రోజుల సమ్మె కాలంలో చేసుకున్న ఒప్పందాలను ప్రభుత్వం ఎన్నికల ముందు అమలు చేస్తానని హామీ ఇచ్చి అమలు చేయలేదన్నారు. 6400 మినీ సెంటర్ లకు, 4687 మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లు గా అఫ్ గ్రేడ్ చేస్తూ జీవో ఇవ్వడం జరిగిందని దీన్ని స్వాగతిస్తూనే మిగిలిన 1810 సెంటర్లను కూడా మెయిన్ సెంటర్లుగా అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు.ఎన్నో ఏళ్లుగా అంగన్వాడి వర్కర్లకు వేతనాలు పెంచాలని ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, ఎన్నికల్లో ఇచ్చిన ఆమె మేరకు వేతనాలు పెంచాలని,యాప్ లన్నీ రద్దు చేయాలని, నాణ్యమైన




సెల్ ఫోన్లు ఇవ్వాలని,గ్రాడ్యూటీలో మార్పులు చేసి వర్కర్లకు అనుకూలమైన గ్రాడ్యుటి అమలు చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంగన్వాడీ కార్మికులకు వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే మరొక పోరాటం నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహశీల్దార్ అల్లు సత్యనారాయణకు అందజేశారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు టి.శ్రీనివాస్ అంగన్వాడి యూనియన్ నాయకులు మేరీ, రత్నం, కుమారీ, రాజేశ్వరి, సత్యవతి, సుందరమ్మ, రమణి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయరహదారిపై అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ రాస్తారోకో



**పెరవలి, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని కోరుతూ పెరవలి మండల అంగన్వాడి టీచర్లు ఆయాలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆగస్టు 21వ తేదీ గురువారం పెరవలి జాతీయ రహదారి పై అభయాంజనేయ స్వామి సెంటర్ వద్ద అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోరుతూ మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి యూనియన్ నాయకులు మాట్లాడుతూ అంగన్వాడీలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ బడ్జెట్ల నుండి జీతాల పెంపుదల చేయాలని కోరారు. అంగన్వాడీలకు తల్లికి వందనం, విడో పెన్షన్, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్, ఇతర సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలని కోరారు. రేషన్ కార్డుల్లో మార్పులు, చేర్పులకు అవకాశం ఇవ్వాలన్నారు. అంగన్వాడి సెంటర్ నిర్వహణకు ట్యాబులు ఇవ్వాలని, సామాజిక పెన్షన్ల బాధ్యత నుండి అంగన్వాడీలను మినహాయింపు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.

## తమ సమస్యలపై తాసిల్దార్‌కు వినతి పత్రం అందించిన అంగన్వాడి కార్యకర్తలు



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** తమ సమస్యలు తీర్చాలంటూ స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ కు గురువారం గండేపల్లి మండలం అంగన్వాడీ కార్యకర్తలు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మండల అంగన్వాడి కార్యకర్తల యూనియన్ నాయకురాలు మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ద్వారా కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే దానిని రద్దు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నెట్ పూర్తిగా సహకరించక యాప్ ద్వారా పనులు నిర్వహణ త్వరితిగతిన పూర్తికాక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాకుండా లబ్ధిదారులకు ఇచ్చే సరుకులు ఒక్కసారిగా రాకపోవడంపై యువర్ ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఎఫ్ ఆర్ ఎస్ యాప్ రద్దుచేసి ఒకే యాప్ ఉండే విధంగా చూడాలని అధికా రులను కోరారు. మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఆయాలను అప్గ్రేడ్ చేయాలని తెలిపారు. అంతేకాకుండా అంగన్వాడీ కార్యకర్తలకు ఐసిడిఎస్ ద్వారా ఇచ్చిన సెల్ ఫోన్లో పని చేయడం లేదని తెలియజేశారు. తమ సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం కలిగి ఉన్న వ్యక్తి అరెస్ట్

- ఎస్సై నరసింహమూర్తి



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** కిరాణా షాప్‌లో అక్రమంగా మద్యం బాటిల్స్ దాచి ఉంచిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు స్థానిక ఎస్ఐ నరసింహ మూర్తి తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గురువారం వారికి రాబడిన సమాచారం మేరకు ఎస్ఐ తన సిబ్బంది సహాయంతో మండలం లోని కింద్ర గ్రామంలో కిరాణా షాప్‌లో తనిఖీ నిర్వహించి అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు మద్యం బాటిల్స్ గుర్తించిస్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. షాప్ యజమాని ఆదిరెడ్డి సత్యనారాయణ ను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై నరసింహమూర్తి మీడియాకు తెలిపారు. స్టేషన్ పరిధిలో బెల్ట్ షాపులు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# వ్రతమాచరించాలంటే "టోకెన్" ఉండాల్సిందేనా...!

- వరలక్ష్మి వ్రత టోకెన్ల కోసం మహిళల అగచాట్లు
- పిఠాపురం పాదగయ క్షేత్రంలో గంటల తరబడి క్యూలైన్లో వేచి ఉన్న భక్తులు
- వ్రత టోకెన్లు దక్కక నిరాశతో వెనుతిరిగిన మహిళలు




**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** శ్రావణమాసం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రం పిఠాపురం పాదగయా క్షేత్రంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించేందుకు అధికారులు చేసిన ఏర్పాట్లు భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురిచేసాయి. జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన నియోజకవర్గమైన పిఠాపురం పాదగయ క్షేత్రంలో వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తున్న సుమారు పదివేల మంది మహిళా భక్తులకు తన సొంత నిధులతో పసుపు, కుంకుమ చీరను సమకూర్చారు. ఈ వార్త పలు సామాజిక మాధ్యమాలలో విస్తృతంగా హల్చల్‌చేయడంతో... ఆలయానికి మహిళలు భారీ సంఖ్యలో క్యూకట్టారు.ఆలయంలో వ్రతాలు ఆచరించేందుకు ఆలయము నుండి జారీ చేసే టోకెన్ తప్పనిసరిగా ఉండాల్సిందన్న నిబంధన ప్రచారంతో ఆటోకెన్లను దక్కించుకునేందుకు మహిళలు ఉదయం నుంచి నానా అగచాట్లు పడ్డారు. సరైన ప్రణాళిక లేకపోవడంతో మహిళా భక్తులు గంటల తరబడి క్యూ లైన్లలో నిరీక్షించాల్సిన పరిస్థితులు దాపురించాయి. చిన్నపిల్లలను ఎత్తుకొని కొంతమంది, ఆలయ క్యూలైన్ భారికేడ్ లు దూకుతూ మరికొంతమంది కనిపించారు. గంటలు తరబడి కి క్యూ లైన్ లో నిరీక్షించడంతో పలువురు మహిళలు అస్వస్థత గురయ్యారు. పదివేల మందికి టోకెన్లు పంచుతారంటూ భారీ ప్రచారం జరగడంతో మహిళా భక్తులు ఆలయానికి భారీగా భారీగా చేరుకోవడంతో తోపులాట జరిగి పలువురికి స్వల్ప గాయాలయ్యాయి.
పదివేల మందికి వరలక్ష్మి వ్రత టోకెన్లు పంచుతామంటూ భారీ ప్రచారం జరగడంతో భారీ ఎత్తున మహిళలు తెల్లవారుజామునుంచే ఆలయానికి చేరుకుని పాశల కోసం ఎదురు చూపులు చూశారు. మొదట ఉదయం పంచుతారని, తర్వాత మధ్యాహ్నం రెండు గంటలు, అంటూ ఆ తర్వాత మూడు గంటలకు ఇలా సమయం మార్చడంతో తీవ్ర అసహనానికి గురైన మహిళలు జనసేన నేతలను నిలదీశారు. ప్రచార ఆర్భాటమే తప్ప ఇక్కడ తగినంత మందికి టోకెన్లు అందించలేదని, పార్టీ సభ్యత్వం ఉన్నవారికి ఇంటి వద్దనే పాసుల పంపిణీ చేస్తున్నారని, ఆ మాత్రం దానికి ఆలయం వద్దకు రావాలని ప్రచారం ఎందుకుచేశారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. గంటల తరబడి ఆలయం వద్ద క్యూలైన్లో మహిళలు వేచి ఉన్న మహిళలు విసుకు చెందిఆల ఈవో కార్యాలయం ఎదుట బయటయించి నిరసన వ్యక్తం చేశారు. దాంతో పిఠాపురం జనసేన పార్టీ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ, కూడా చైర్మన్ తుమ్మల బాబు మరి కొంతమంది నాయకులుతో కలిసి ఎట్టకేలకు క్యూలైన్లో వేచి ఉన్న మహిళలకు పోలీసుల సమక్షంలో టోకెన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కొంతమంది మహిళలు తమకు టోకెన్లు అందలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ నిరాశతో వెనుతిరి గారు. సుమారు పదివేల మంది ఆలయానికి చేరుకుంటారన్న అంచనా ఉన్న సందర్భంలో ఆలయ అధికారులు తగిన ఏర్పాట్లు చేయకుండా నిర్లక్ష్యం వహించారన్న విమర్శలు వ్యక్తం వ్యక్తం అవుతున్నాయి.నేడు జరిగే సామూహిక వరలక్ష్మి వ్రతాల కార్యక్రమం అధికారులనిర్లక్ష్యం వీడి, భక్తులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా పటిష్టచర్యలు చేపట్టి భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించాలని భక్తులు కోరుతున్నారు.

# హెూమియో వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఆల్కట్ గార్డెన్స్ లోని నగరపాలక సంస్థ హెూమియో వైద్యశాలను జిల్లా కలెక్టర్, కమిషనర్ పి. ప్రశాంతి గురువారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి ఓ.పి. సేవలు, మందుల నిల్వలు, అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు. డాక్టర్లు ప్రతిరోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని, అవసరమైన మెడిసిన్లు తక్షణం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్య కేంద్రం ఆవరణ ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, వాతావరణ మార్పులు, వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు ఆసుపత్రిలో సిద్ధంగా ఉంచాలని సూచించారు. సీజనల్ వ్యాధులు మరియు ఇతర వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# ప్రభుత్వ ఒప్పందాలు అమలు చేయండి

-అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్
-స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన



**పిఠాపురం, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు 42 రోజులు సార్వత్రిక సమ్మె నేపథ్యంలో... ప్రభుత్వ ఒప్పందాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించి అనంతరం తాహశీల్దార్ గోపాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ యూనియన్ నాయకులు విజయశాంత, వెంకటలక్ష్మి లు మాట్లాడుతూ గతంలో తమ సమస్యల పరిష్కారం కోసం 42 రోజుల సమ్మె చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో 2024 జూలైలో వేతనాలు పెంచుతామని మినిట్స్ ఇచ్చారని, అయినా నేటి వరకు రాష్ట్ర ప్రభుత్వం దాని గురించి పట్టించుకోవటం లేదన్నారు. అంగన్వాడీ సెంటరు నిర్వహణకు ఇచ్చిన ఫోన్లు, పోషణ ట్రాకర్, బాలసంజీవిని యాప్స్ కు సపోర్ట్ చేయటంలేదన్నారు. ఏజెన్సీ మారుమూల ప్రాంతాల్లో నెట్ సమస్య తీవ్రంగా ఉందని, కాని అధికారులు లబ్ధిదారులకు ఫోటోక్యాప్చర్, ఓటిపి, ఎఫ్ ఆర్ ఎస్ ద్వారా నే సరుకులు ఇవ్వాలని పెట్టిన నిబంధన అమలు చేయటానికి అంగన్వాడీలతో పాటు అనే సరుకులు అన్ని ఒక్కసారి గా రాకపోవడం, నెట్ సిగ్నల్ లేకపోవడం, సర్వర్లు పనిచేయకపోవడం వలన లబ్దిదారులందరూ ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని, మినీ వర్కర్స్ ను మెయిన్ వర్కర్లు గామార్చుతూ జీవో ఇవ్వాలని, యాప్ లు కలిసి ఒక యాప్‌గా మార్పుచేయాలని, ఎఫ్ ఆర్ ఎస్, ఇన్, అవుట్ రద్దు చేయాలని, సెంటరు నిర్వహణకు ట్యాబులు ఇవ్వాలని, 5జి నెట్ ఇవ్వాలని ప్రధాన గ్రాడ్యుటి జీవోలో మార్పులు చేయాలని, హెల్పర్లు ప్రమోషన్ లకు గైడెన్స్ రూపొందించాలని కోరుతున్నామన్నారు. వెంటనే అంగన్వాడీ యూనియన్స్ ను చర్చలకు పిలిచి సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ నాయకులు ప్రజావాణి, యేసు, నాగ పద్మ, దుర్గభవాని, పద్మ , అరుణ, భారతి, సిఐటియు నాయకులు, కే. చిన్న, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ రిబ్బన్ క్లబ్ క్విజ్‌లో రాష్ట్రస్థాయికి ఎంపిక



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** రెడ్ రిబ్బన్ క్లబ్ క్విజ్ జిల్లాస్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేసినట్లు జిల్లా లెప్రసీ మరియు ఎయిడ్స్ టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. వసుంధర తెలిపారు. బుధవారం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశానుసారం, ఈస్ట్ గోదావరి జిల్లా డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజిక్ హెచ్ఐవి ఎయిడ్స్ కార్యక్రమంలో భాగంగా క్విజ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లెప్రసీ మరియు ఎయిడ్స్ టీబీ కంట్రోల్ ఆఫీసర్ ఎన్.వసుంధర మాట్లాడుతూ, "విద్యార్థుల్లో ఇటువంటి కార్యక్రమాలు చైతన్యం కలిగిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ రీజనల్ ఇన్స్పెక్టింగ్ ఆఫీసర్, కళాశాల రెడ్ రిబ్బన్ నోడల్ ఆఫీసర్ సర్. రవితేజ, జిల్లా క్లస్టర్ మేనేజర్ జి. ఆదిలింగం, క్లస్టర్ సర్వేలెన్స్ ఆఫీసర్ హరినాథ్ కుమార్, దిశా బృందం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు.క్విజ్ పోటీలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు ప్రధానం చేశారు.ప్రథమ బహుమతిగా జి.ఉస్మిత రాని, ఎస్. ఇందులకు రూ.5,000, ద్వితీయ బహుమతి విజేతలు పి. దుర్గా, జి.ఎం.కే. సిద్దులకు రూ. 4,000, తృతీయ బహుమతి గెలుచుకున్న బి.గణ రామ్ సాయి, బి.పూర్ణ సాయిలకు (గవర్నమెంట్ జూనియర్ కాలేజీ, నిడదవోలు) రూ.3,000ల చొప్పున నగదు ప్రశంసా పత్రం అందచేశారు.

## అంగన్వాడిల సమస్యలు పరిష్కరించాలి

- కాకినాడ రూరల్ ఎంఆర్ఓ కార్యాలయం ఎదుట బ్లాక్ డే నిరసన
- ముఖచిత్రం యాప్ రద్దు చేయాలి



**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ రూరల్ ప్రాజెక్టు ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నల్లచీరలతో బ్లాక్ డే నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు కాకినాడ రూరల్ మండల కార్యదర్శి తొట్టిపూడి రాజా, కాకినాడ రూరల్ ప్రాజెక్ట్ కార్యదర్శి పి.వీరమణి మాట్లాడుతూ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ దేశ వ్యాప్త పిలుపులో భాగంగా సమస్యలు పరిష్కరించాలని బ్లాక్ డే కార్యక్రమం చేయడం జరిగిందన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు అయిన ఐసిడిఎస్ అభివృద్ధికి నిధులు పెంచడం లేదన్నారు.

ముఖచిత్రంకి సంబంధించిన యాప్‌ల భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంవత్సరాల క్రితం ఇచ్చిన స్మార్ట్‌ఫోన్‌లో నెట్వర్క్, నెట్, ఇతర సౌకర్యాలు లేక రిపోర్టులు సక్రమంగా అందించక అధికారులు వేధింపులు ఎక్కువవుతున్నాయి అన్నారు. అంగన్వాడి సెంటర్లో రికార్డులో రాసి లబ్ధిదారులకు పౌష్టికాహారం అందజేస్తామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు యాప్‌లు భారం తగ్గిస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చిందని విమర్శించారు. చంద్రబాబు పాలన విజన్ ఉంటుంది కానీ అంగన్వాడీ టీచర్లకు ఇచ్చే ఫోన్లో నెట్వర్క్ ఉండటం లేదని విమర్శించారు. అనంతరం కాకినాడ రూరల్ ఎమ్మార్వో వినతిపత్రం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చింతపల్లి అజయ్ కుమార్, సెక్టార్ లీడర్లు రాజేశ్వరి, లక్ష్మి, తనుజ, వరలక్ష్మి, మహాలక్ష్మి, సత్యవేణి, చామంతి, అప్పలకొండ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.